



# మన దునియా

RNI Number TELTEL/2023/85680

మన అక్షరం - మన ప్రపంచం








సంపుటి : 3 | సంచిక : 252 | మే 10 ఆదివారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-





ఆర్టీవో అధికారులు ఎక్కడ

ఆర్టీవో అధికారులపై ఆరోపణలు

ప్రైవేట్ యాజమాన్యాలకు కొమ్ముకాస్తున్న ఆర్టీవో అధికారులు

విద్యాశాఖ అధికారులు మౌనం ఎందుకో

**ఉమ్మడి,నిజామాబాద్ జిల్లా ప్రతినిధి , మన దునియా:**

నిజామాబాద్ జిల్లా: తెలంగాణలోని ప్రైవేట్ పాఠశాల బస్సుల వినియోగం పై ఎడ్యుకేషన్ కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. పాఠశాల బస్సులను కేవలం విద్యార్థుల రవాణా మరియు విద్యకు సంబంధించిన బటానికల్ టూర్స్ ఎక్స్కర్షన్లు వంటి విద్యార్థుల పర్యటనలకు ఉపయోగించాలని, పెళ్లిళ్లు లేదా ఇతర ప్రైవేట్ కార్యక్రమాలకు వాడకూడదని కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అయినప్పటికీ నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో ఎక్కడ కూడా ఆదేశాలను అధికారులు అమలు (మిగతా 2వ పేజీలో..)

## రేపు తెలంగాణ లో ప్రధాని నరేంద్రమోడీ పర్యటన!

**మన దునియా,హైదరాబాద్:మే 09**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా ఆదివారం తెలంగాణలో పర్య టించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా.. తెలంగాణ రాష్ట్రంలో రూ"9.400 కోట్ల విలువైన వివిధ మౌలిక సదుపాయాలు పారిశ్రామిక ప్రాజెక్టు లకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేయనున్నారు. దీనిలో భాగంగా. రూ 2.360 కోట్లతో జహీ రాబాద్ ఇంటి గ్రేటెడ్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీకి శంకుస్థాపన చేయనున్నారు. ప్రధాని మోడీ సభ ఏర్పాట్లకు సంబంధిం చి పార్టీ రాష్ట్ర నేతల మధ్య సమన్వయం సంపూర్ణంగా ఉంది ముఖ్య నేతలంతా మమేకమై ప్రచారం చేస్తున్నారు.అన్ని ప్రాంతాలకు వెళ్లి సభకు తరలిరావాలని పిలుపునిస్తున్నారు. గోడలపై వాల్ రైటింగ్, బైక్ ర్యాలీలు ఇలా ఊరు

(మిగతా 2వ పేజీలో..)



## మోడల్‌తో తెలంగాణ అభివృద్ధి: సీఎం రేవంత్

మన దునియా,హైదరాబాద్,మే 09

ఆధునీకరణ,పట్టణీకరణతో భవిష్యత్తులో మరిన్ని కొత్త సవాళ్లను ఎదుర్కోవాల్సి ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో సీఎం మాట్లాడుతూ.. పెరుగుతున్న పట్టణ జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. హైదరాబాద్ నగరాన్ని ట్రాఫిక్ ఫ్రీ నగరంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. సిగ్నల్ ఫ్రీ సిటీగా హైదరాబాద్ నగరాన్ని తీర్చిదిద్దే ప్రణాళికలతో ట్రాఫిక్ నియంత్రణకు కేవలం రోడ్ల విస్తరణ




## కేటీఆర్.. నోరు అదుపులో పెట్టుకో

### ఫాంహౌజ్ డ్రగ్స్ కేసులు మాకు తెలియదు

### రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలోకి రావడం కల్ల: సంజయ్



**మన దునియా,హైదరాబాద్:మే 09**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అహంకారంవల్లే ఆయన తండ్రి కేసీఆర్ ఫాంహౌజ్‌కు పరిమితమయ్యారని కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శించారు. కేటీఆర్‌ను చూసి బీఆర్ ఎస్ కార్యకర్తలే అసహ్యించుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కేటీఆర్ నోరు అదుపులో పెట్టుకొని (మిగతా 2వ పేజీలో..)

## మనందరి మొదటి శత్రువు బీజేపీయే..

## కలిసి పోరాడుదాం: మమతా బెనర్జీ పిలుపు

### విద్యార్థి సంఘాలు, ఎన్జీవోలు కూడా మద్దతివ్వాలని విజ్ఞప్తి

### వామపక్షాలు, ప్రతిపక్షాలు కలిసి రావాలన్న మమతా బెనర్జీ

### బీజేపీ వంటి దుష్ట శక్తులు రాష్ట్రంలోకి ప్రవేశించాయని ఆగ్రహం

మనందరి మొదటి శత్రువు బీజేపీయేనని, కాబట్టి అందరం కలిసి ఆ పార్టీపై పోరాటం చేద్దామని తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి మమతా బెనర్జీ పిలుపునిచ్చారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించింది. సువేందు (మిగతా 2వ పేజీలో..)



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

# తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ ఆదేశాలు బేఖాతర్

(మొదటి పేజీ తరువాయి)

చేయడం లేదని ఇందుకు నిదర్శనం శనివారం బాన్సువాడ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ వద్ద వివాహ శుభకార్యానికి ప్రైవేట్ స్కూల్ బస్సులను వాడడం కనిపించింది ఇప్పటికైనా సంబంధిత అధికారులు పాఠశాల బస్సులను ఇతర అవసరాలకు వినియోగించ గుండా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు

## రేపు తెలంగాణ లో ప్రధాని నరేంద్రమోడీ పర్యటన!

(మొదటి పేజీ తరువాయి)

వాడ పండగ వాతావరణం లో జనాన్ని ఆహ్వానిస్తు న్నారు. వేసవి తీవ్రత దృష్ట్యా సభా ప్రాంగ ణం మొత్తం జర్మన్ టెంట్లు వేసి ప్రజలకు మంచినీరు, మజ్జిగ ప్యాకెట్లు, విరివిగా ఏర్పాటు చేస్తున్నారు. నరేంద్ర మోడీ రాకతో మహా నగరం కాస్తా మొత్తం కాషాయమ యం కానుంది. జన సమీకరణ కోసం బిజెపి శ్రేణులు ప్రత్యేక రైళ్లు, ప్రైవేటు బస్సు లు ఏర్పాటు చేస్తున్నా రు. సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్ లో సభా ప్రాంగణం ఏర్పాటు చేశారు. తెలంగాణలో బీజేపీని బలోపేతం చేసేందుకే ఈ పర్య టన కీలకంగా మారనుంది.

## 98 ఏళ్ల వృద్ధుడి కాళ్లు మొక్కిన ప్రధాని!

మన దునియా,హైదరాబాద్:మే 09



పశ్చిమబెంగాల్ నూతన ముఖ్యమంత్రి గా భాజపా నేత సువేందు అధికారి, ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ఓ ఆసక్తికర సన్నివేశం కనిపించింది ఈ వేడు కకు ముఖ్య అతిథిగా హాజరైన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వేదికపై వృద్ధుడి కాళ్ళు మొక్కి ఆశీర్వాదం చేసుకున్నారు. దీంతో అక్కడ ఉన్న వారంతా ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఇంతకీ ఆయన ఎవరు? అని ఆరా తీశారు. ఆయన మరెవరో కాదు భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత మఖన్ లాల్ సర్కార్, ఆయన పశ్చిమ బెంగాల్ భాజపా, అత్యంత సీనియర్ నేతల్లో ఒకరు. స్వతంత్ర జాతీయ ఉద్యమ సమయం లో ఈయన కీలకంగా వ్యవహరించారు.

## కేటీఆర్.. నోరు అదుపులో పెట్టుకో

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడాలని హెచ్చరించారు. ప్రధాని రాక సందర్భంగా బండి నేతృత్వంలో శుక్రవారం ఆర్టీసీ ఎక్స్‌రోడ్ నుంచి అమీర్‌పేట వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ‘కేటీఆర్ మాదిరిగా దోచుకోవడం నాకు తెలియదు.. రైతులకు బేడీలు వేసి అరిగోస పెట్టడం నాకు తెలియదు.. డ్రగ్స్ తీసుకోవడం నాకు తెలియదు.. కాళేశ్వరం, ఈ–ఫార్ములా, విద్యుత్ కొనుగోళ్ల అవినీతి మాకు తెలియదు.. ఫాంహౌజ్ డ్రగ్స్ కేసులు మాకు తెలియదు.. మంది కొంపలు ముంచడం అసలే తెలియదు.. ఉద్యోగులు ఆత్మహత్యలు చేసుకునేలా చేయడం మాకు తెలియదు.. మాకు ఏం తెలుసో ప్రజలు నిర్ణయిస్తారు. మీకు ఏం తెలుసో ప్రజలు గ్రహించి మిమ్మల్ని ఓడించారు’ అని ఎద్దేవా చేశారు. కేటీఆర్ ఇష్టంవచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కేటీఆర్ అధికారంలో ఉన్నప్పుడు అహంకారం చూపించి, ఇప్పుడు అధికారం పోయాక కార్యకర్తల ఇళ్లకు వెళ్లి కాళ్లు మొక్కుతున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ ఏం చేసినా రాష్ట్రంలో ఇక అధికారంలోకి రావడం కల్ల అని అన్నారు. ఎప్పుడు ఎన్నికలొచ్చినా అధికారంలోకి వచ్చేది బీజేపీయేనని పేర్కొన్నారు. ఢిల్లీ నుంచి తాము నిధులు తెస్తుంటే... కాంగ్రెస్ నేతలు తెలంగాణ సొమ్మును ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలకు పంపుతున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి నోటి దురుసుతనమే తమ పార్టీ కార్యకర్తల ఆగ్రహానికి కారణమని బీజేఎల్పీ ఉప నేత పాయల్ శంకర్ అన్నారు..

## మోడల్‌తో తెలంగాణ అభివృద్ధి: సీఎం రేవంత్

మాత్రమే సరిపోదని.. మల్టీ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్‌ను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని సీఎం వెల్లడించారు. పార్కింగ్ ఇబ్బందులను అధిగమించేందుకు నగరంలో మల్టీ లెవెల్ పార్కింగ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్రాన్ని మూడు భాగాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. అభివృద్ధిని మూడు భాగాలుగా విభజించుకున్నామన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు ఏరియాను సర్వీస్ సెక్టార్‌గా గుర్తించామన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు బయట, రీజనల్ రింగ్ రోడ్డు లోపల ఉన్న ఏరియాను మాన్యూఫ్యాక్చర్ సెక్టార్‌గా గుర్తించామని తెలిపారు. రీజనల్ రింగ్ రోడ్డు బయట ఉన్న ఏరియాను అగ్రికల్చర్ సెక్టార్‌గా గుర్తించామని అన్నారు.తెలంగాణ సమగ్ర అభివృద్ధికి సంబంధించి తెలంగాణ రైజింగ్–2047 మాస్టర్ ప్లాన్‌ను ఆవిష్కరించుకున్నామని ముఖ్యమంత్రి అన్నారు. మూసీ రివర్ ఫ్రంట్‌ను అభివృద్ధి చేయడంతో పాటు మన సంస్కృతికి అనుసంధానం చేయబోతున్నట్లు తెలిపారు. నగరంలో కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందులో భాగంగా హైదరాబాద్‌లో ఆర్టీసీలో ఈవీ బస్సులను తీసుకొస్తున్నామని అన్నారు. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో ఆటోలకు ఉచితంగా రెట్రో ఫిట్టింగ్ చేయించి ఈవీ వాహనాలుగా మార్చబోతున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు..



## మనందరి మొదటి శత్రువు బీజేపీయే.. కలిసి పోరాడుదాం: మమతా బెనర్జీ పిలుపు

(మొదటి పేజీ తరువాయి)

అధికారి నేతృత్వంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. ఈ సందర్భంగా మమతా బెనర్జీ మాట్లాడుతూ, బీజేపీని వ్యతిరేకించే పార్టీలన్నీ ఏకం కావాలని సూచించారు. విద్యార్థి సంఘాలు, ఎన్జీవోలు కూడా మద్దతివ్వాలని కోరారు. బీజేపీని తీవ్రంగా వ్యతిరేకించే వామపక్షాలు, ప్రతిపక్షాలతో పాటు జాతీయ పార్టీలు కూడా కమలం పార్టీపై పోరాటానికి కలిసి రావాలని పిలుపునిచ్చారు. శత్రువుకు శత్రువు మిత్రుడు అని ఆలోచించే సమయం ఇది కాదని అన్నారు. మనందరి మొదటి శత్రువు బీజేపీయే అన్నారు. బీజేపీ వంటి దుష్ట శక్తులు రాష్ట్రంలోకి ప్రవేశించాయని విమర్శించారు. తమ పార్టీ కార్యకర్తలపై దాడులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ఫలితాల తర్వాత కాంగ్రెస్ నాయకులతో పాటు వివిధ పార్టీల నాయకులు తనతో మాట్లాడారని వెల్లడించారు. తాను ఎవరి సానుభూతిని కోరుకోవడం లేదని, యుద్ధంలో ఎవరు గెలుస్తారనేది భవిష్యత్తు నిర్ణయిస్తుందని వ్యాఖ్యానించారు. అసెంబ్లీ ఎన్నికల్లో తృణమూల్ పార్టీకి అన్యాయం జరిగిందని మమతా బెనర్జీ ఆరోపించారు.

## సీఎంగా విజయ్ ప్రమాణ స్వీకారం.. స్పందించిన తండ్రి

**తాను చాలా సంతోషంగా ఉన్నానన్న చంద్రశేఖర్**

**తానేం చేసినా తన కుమారుడి కోసమేనని వ్యాఖ్య**

**తమిళ ప్రజల కోసం ఏదైనా చేయమని తనయుడికి సూచన**



తమిళనాడులో ప్రభుత్వం ఏర్పాటుపై సస్పెన్స్‌కు తెరపడింది. కాంగ్రెస్, వామపక్షాలతో పాటు వీసీకే, ఐయూఎంఎల్ మద్దతు పలకడంతో విజయ్ ముఖ్యమంత్రి కావడానికి మార్గం సుగమమైంది. రేపు ఉదయం 10 గంటలకు విజయ్ తమిళనాడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. తమిళనాడు రాజకీయాలు ఆరు రోజుల పాటు తీవ్ర ఉత్కంఠను రేపాయి. విజయ్‌కి మార్గం సుగమం కావడంతో ఆయన తండ్రి, దర్శకుడు ఎస్.ఏ. చంద్రశేఖర్ స్పందించారు. విజయ్ ముఖ్యమంత్రి కావడం తనకు సంతోషంగా ఉందని అన్నారు. “నేను చాలా సంతోషంగా ఉన్నాను. నేను ఏం చేసినా నా కుమారుడి కోసమే చేస్తున్నాను. చివరకు, విజయ్ ద్వారా తమిళ ప్రజలు విజయం సాధించారు” అని చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా తన కుమారుడికి కూడా ఒక సందేశం ఇచ్చారు. “ప్రతిదీ తమిళుల కోసమే చేయి” అని కాబోయే ముఖ్యమంత్రికి సూచించారు.

## ‘బేటీ బచావో’ కేవలం నినాదానికే పరిమితమా?: మోదీకి కేటీఆర్ ప్రశ్న

**బండి సంజయ్ కుమారుడిపై ఆరోపణలు వచ్చాయన్న కేటీఆర్**

**బండి సంజయ్‌పై ఏం చర్యలు తీసుకుంటున్నారని ప్రశ్న**

**రాహుల్ గాంధీ హైదరాబాద్ వచ్చి బాధితురాలిని పరామర్శిస్తారా అని నిలదీత**

బీజేపీ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెబుతున్న ‘బేటీ బచావో’ కేవలం నినాదానికే పరిమితమా అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. మైనర్ బాలికకు వేధింపుల ఆరోపణల నేపథ్యంలో, కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ కుమారుడిపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో చెప్పాలని ప్రధానిని ప్రశ్నించారు. కేంద్రమంత్రి తనయుడు కాబట్టి ఆయనకు మినహాయింపు ఉంటుందా అని నిలదీశారు.కుమారుడిపై వచ్చిన ఆరోపణలకు గాను, బండి సంజయ్‌ను మంత్రి వర్గం నుంచి ఎప్పుడు బర్తరఫ్ చేస్తారని ప్రశ్నించారు. ఇదే అంశంపై ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై కూడా విమర్శలు గుప్పించారు. తెలంగాణలో మీ పార్టీ ‘జంగిల్ రాజ్’ ఎలా నడుపుతుందో చూడాలని రాహుల్ గాంధీని ఉద్దేశించి అన్నారు.ఒక మైనర్ బాలిక పూర్తి ఆధారాలతో వస్తే, పోలీసు శాఖ వేగంగా ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. ఇతర పోక్సో నేరస్తుల మాదిరిగానే బండి సంజయ్ కుమారుడిపై ఎందుకు విచారణ జరపడం లేదని ప్రశ్నించారు. ఈ అంశంలో తిరిగి మైనర్ బాలికపై కేసు పెట్టడమేమిటని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ హైదరాబాద్ వచ్చి బాధితురాలికి, ఆమె కుటుంబానికి అండగా నిలబడతారా అని ప్రశ్నించారు. బీజేపీకి తెలంగాణ కాంగ్రెస్ ఒక ఫ్రాంచైజీలా పనిచేస్తున్నట్లు కనిపిస్తోందని విమర్శించారు. మైనర్ బాలిక విషయంలో కాంగ్రెస్, బీజేపీలు ఒక అపవిత్రమైన, అసహ్యకరమైన ఒప్పందానికి వచ్చాయా అని ధ్వజమెత్తారు. పదిహేడేళ్ల బాధితురాలు, ఆమె కుటుంబం ఒక ఎఫ్ఐఆర్ నమోదు చేయించుకోవడానికి మూడు నెలలకు పైగా ఎందుకు పోరాడాల్సి వస్తోందని ప్రశ్నించారు. మైనర్ బాలిక రెండుసార్లు ఆత్మహత్యాయత్నం చేసిందని అన్నారు. న్యాయం కోసం మూడు నెలలుగా తిరుగుతున్నప్పటికీ వారిని పట్టించుకోలేదని విమర్శించారు. ఆడబిడ్డల రక్షణ కోసం ప్రభుత్వంతో కూడా ఎంతవరకైనా పోరాడుతామని హెచ్చరించారు.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం
RNI Number



# పనివాళ్లుగా ఇంట్లోకి.. కోట్లు కొల్లగొట్టి పరార్

**హైదరాబాద్‌ను వణికిస్తున్న నేపాలీ ముఠాల 'ఆపరేషన్ దోపిడీ'**

**మన దునియా,హైదరాబాద్,మే 09**

హైదరాబాద్ నగరంలో వరుస హత్యలు, భారీ దోపిడీ ఘటనలు కలకలం రేపుతున్నాయి. ముఖ్యంగా జూబ్లీహిల్స్ పరిసర ప్రాంతాల్లో ధనవంతుల ఇళ్లను లక్ష్యంగా చేసుకుని పనివాళ్లుగా చేరుతున్న నేపాలీ ముఠాలు కోట్ల రూపాయల నగదు, బంగారాన్ని దోచుకుని పరారవుతున్న తీరు నగరవాసుల్లో భయాందోళనలు కలిగిస్తోంది. ఈ ఘటనల వెనుక నేపాల్ కేంద్రంగా పనిచేస్తున్న మాస్టర్ మైండ్ నెట్‌వర్క్ ఉన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఫిబ్రవరి 6న నందగిరి హిల్స్‌లోని ఓ వ్యాపారి ఇంట్లో పని చేస్తున్న భూపిందర్ షా అనే నేపాలీ యువకుడు, ఇంట్లోని ఇతర పనివారికి మత్తుమందు ఇచ్చి దాదాపు రూ. 2 కోట్ల విలువైన బంగారు ఆభరణాలతో పరారయ్యాడు. అనంతరం మార్చి 14న జూబ్లీహిల్స్‌లో మరో వ్యాపారి ఇంట్లో పనిచేసే ఇద్దరు నేపాలీలు, యజమాని ఇంట్లో లేని సమయంలో లాకర్లు పగలగొట్టి రూ. 3 కోట్ల విలువైన నగలను దోచుకెళ్లారు. తాజాగా మే 8న విశ్రాంత ఐపీఎస్ అధికారి ఇంట్లో పనిచేస్తున్న నేపాలీ యువతి, యజమాని భార్యను హత్య చేసి నగదు, నగలతో పరారవడం సంచలనంగా మారింది. ఈ మూడు ఘటనల తీరు ఒకే ముఠా పనితీరును తలపిస్తున్నట్లు పోలీసులు భావిస్తున్నారు.

**పక్కా ప్లాన్‌తో దోపిడీలు**

నిందితులు ముందుగా ధనిక కుటుంబాలను టార్గెట్‌గా ఎంచుకుని పనిమనుషులుగా ఇళ్లలో చేరుతున్నారు. కొన్ని వారాల పాటు నమ్మకంగా పనిచేస్తూ కుటుంబ సభ్యుల అలవాట్లు, ఇంట్లోని భద్రతా పరిస్థితులు, నగదు మరియు నగలు ఎక్కడ ఉంచుతారనే వివరాలను గమనిస్తున్నారు. సరైన సమయం కోసం వేచి చూసి, యజమానులు బయటకు వెళ్లినప్పుడు లేదా అప్రమత్తంగా లేని సమయంలో తమ అనుచరులతో కలిసి దోపిడీలకు పాల్పడుతున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది.

**నేపాల్ నుంచి మాస్టర్ ప్లాన్**




అరెస్టయిన నిందితులను విచారించగా ఈ దోపిడీల వెనుక నేపాల్‌లో ఉన్న కొందరు కీలక వ్యక్తులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. పనికి వెళ్లే వ్యక్తుల ఎంపిక నుంచి, దోపిడీ తర్వాత ఎలా తప్పించుకోవాలనే మార్గదర్శకాలు కూడా వారే ఇస్తున్నట్లు సమాచారం. దోచుకున్న సొత్తుతో వెంటనే పుణె, ముంబై వంటి నగరాలకు వెళ్లి అక్కడి నుంచి నేపాల్ చేరేలా ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

**పోలీసులకు కొత్త సవాల్**

గతంలో నగర పోలీసులను ఇబ్బందులకు గురి చేసిన రాజస్థాన్‌కు చెందిన 'ముఖియా గ్యాంగ్' తరహాలో ఇప్పుడు ఈ నేపాలీ ముఠాలు కొత్త సవాల్‌గా మారాయి. అయితే, ఈ కేసులు అంతర్జాతీయ అంశాలతో ముడిపడి ఉండటంతో నిందితులను పట్టుకోవడం పోలీసులకు క్లిష్టంగా మారింది. నిందితులు నేపాల్‌కు పారిపోతే వారిని తిరిగి భారత్‌కు తీసుకురావడం న్యాయపరమైన ఒప్పందాల కారణంగా సంక్లిష్టమవుతోంది. అయినప్పటికీ, ఈ ముఠాలను పూర్తిగా అణిచివేయడానికి నగర పోలీసులు 'ఆపరేషన్ నేపాల్' పేరుతో ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. గత ఘటనల్లో పాల్గొన్న అనుమానితుల వివరాలను సేకరిస్తూ, రాష్ట్రాల మధ్య సమన్వయంతో దర్యాప్తును వేగవంతం చేస్తున్నారు.

# ఆపరేషన్ సిందూర్ సమయంలో పాక్‌కు చైనా సహాయం.. ధ్రువీకరించిన డ్రాగన్ మీడియా..

**మన దునియా,కాశ్మీర్:మే 09**

పహల్గాం ఉగ్ర దాడికి ప్రతిస్పందనగా భారత్ 'ఆపరేషన్ సిందూర్' పేరుతో దాడులకు పాల్పడిన సంగతి తెలిసిందే. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత్ కశ్మీర్‌లోని ఉగ్రవాద మౌలిక శిబిరాలపై భారత సైన్యం దాడులు చేసింది. ఆ సమయంలో పాకిస్థాన్‌కు చైనా సాంకేతిక సహాయం అందించిందట. ఈ విషయాన్ని తాజాగా చైనా మీడియా ధ్రువీకరించింది. పాక్‌కు క్షేత్రస్థాయిలో సాంకేతిక సహకారం అందించినట్లు చైనా తొలిసారి బహిరంగంగా అంగీకరించింది. ఏవియేషన్ ఇండస్ట్రీ కార్పొరేషన్ ఆఫ్ చైనా (ఏవీఐసీ)కి చెందిన చెంగ్డు ఎయిర్‌క్రాఫ్ట్ డిజైన్ అండ్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఇంజినీర్ జాంగ్ హెంగ్ తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూను ప్రభుత్వ వార్తా సంస్థ అయిన 'సీసీటీవీ' ప్రసారం చేసింది. గతేడాది నాలుగు రోజుల పాటు భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' సమయంలో తాము పాకిస్థాన్ అధికారులతో కలిసి పనిచేసినట్టు జాంగ్ అంగీకరించారు. చైనా తయారు చేసిన జే-10సీ యుద్ధ విమానాలను పాకిస్థాన్ ఎయిర్ ఫోర్స్ వినియోగిస్తోంది. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో జాంగ్ నేతృత్వంలోని ఇంజినీర్ల బృందం పాక్‌కు




సాంకేతిక సహాయం అందించింది. ఆ యుద్ధంలో తాను క్షేత్ర స్థాయిలో పని చేశానని, శారీరకంగా, మానసికంగా ఎంతో క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొన్నానని జాంగ్ వెల్లడించారు. కాగా, ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌కు చేసిన క్షేత్ర స్థాయి సహాయం గురించి అడిగిన ప్రశ్నలకు అప్పట్లో చైనా విదేశాంగ, రక్షణ శాఖలు సమాధానాలు ఇవ్వలేదు..

# రష్యా-ఉక్రెయిన్ మధ్య కాల్పుల విరమణ.. ప్రకటించిన డొనాల్డ్ ట్రంప్..

**మన దునియా,ఇంటర్నేషనల్ డెస్క్:మే 09**

రష్యా-ఉక్రెయిన్ యుద్ధంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. రష్యా, ఉక్రెయిన్ మధ్య మూడు రోజుల కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందని ట్రంప్ వెల్లడించారు. దాదాపు నాలుగు సంవత్సరాలుగా రష్యా, ఉక్రెయిన్ మధ్య యుద్ధం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ట్రంప్ తాజాగా కీలక ప్రకటన చేశారు తన అభ్యర్థన మేరకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ ఈ నిర్ణయం తీసుకున్నారని అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ వెల్లడించారు. సుదీర్ఘంగా సాగుతున్న ఈ యుద్ధం ముగింపునకు ఇది ఆరంభం అంటూ ఆశాభావం వ్యక్తం చేశారు. శని, ఆది, సోమవారాల్లో ఈ రెండు దేశాల మధ్య ఎలాంటి కాల్పులూ ఉండవని ట్రంప్ ప్రకటించారు. అలాగే వెయ్యి మంది చొప్పున యుద్ధ ఖైదీలను ఇరు దేశాలు పరస్పరం బదిలీ చేసుకుంటాయని తెలిపారు. 'రష్యాలో శనివారం నాడు విక్టరీ డేను జరుపుకుంటారు రెండో ప్రపంచ యుద్ధ సమయంలో నాజీలపై విజయానికి ప్రతీకగా రష్యా ఈ విక్టరీ డేను నిర్వహిస్తుంది. అలాగే ఉక్రెయిన్ కూడా ఈ విక్టరీ డేను సెలబ్రేట్ చేసుకుంటుంది. ఇరు దేశాల అధినేతలు మూడు రోజుల కాల్పుల విరమణకు అంగీకరించారు. ఈ రెండు దేశాల మధ్య యుద్ధం ముగింపునకు చర్చలు జరుగుతున్నాయి. అవి సత్ఫలితాలను ఇవ్వొచ్చు' అని ట్రంప్ పేర్కొన్నారు..




# చొప్పదండి 13వ వార్డు స్థానికులకు తీరిన త్రాగునీటి కష్టాలు!

**మన దునియా,కరీంనగర్ జిల్లా:మే 09**



వేసవి తీవ్రతను దృష్టి లో ఉంచుకొని ప్రజలకు తాగునీరు సక్రమంగా అందించేం దుకు కరీంనగర్ జిల్లా చొప్పదండి మున్సి పల్ చైర్మన్, వడ్లూరి సరిత శ్రీనివాస్, ముందస్తు చర్యలు చేపట్టారు. చొప్పదండి మున్సి పాలిటీ పరిధిలో శనివారం పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. 13వ వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న తాగు నీటి సమస్య పరిష్కా రం కోసం నూతనంగా ఏర్పాటు చేసిన బోర్ మోటర్‌ను ప్రారంభిం చారు. అలాగే 14వ వార్డులో ప్రజల రాక పోకలకు సౌకర్యంగా ఉండేలా సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఈ రోజు మున్సిపల్ పాలకవర్గ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ వడ్లూరి సరిత-శ్రీనివాస్ మాట్లా డుతూ.... ప్రజల సమస్యల పరిష్కా రమే తమ ప్రధాన లక్ష్యమని, మున్సి పాలిటీ పరిధిలో అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తు న్నామని తెలిపారు. ప్రజలకు మెరుగైన తాగునీరు, రహదారి సౌకర్యాలు అందిం చేందుకు మరిన్ని అభి వృద్ధి కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సి లర్లు స్థానికులు తది తరులు పాల్గొన్నారు.

# పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా సువేందు అధికారి ప్రమాణస్వీకారం

**మన దునియా,హైదరాబాద్:మే 09**



పశ్చిమ బెంగాల్ తొలి భారతీయ జనతా పార్టీ ముఖ్యమంత్రిగా సువేందు అధికారి శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరి గిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా, ఏపీ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు, కేంద్రమంత్రులు పాల్గొన్నారు. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ప్రభంజనం సృష్టించిన సంగతి తెలిసిందే. బీజేపీ ఏకంగా 207 స్థానాల్లో ఘన విజయం సాధించింది. అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీ 80 సీట్లకే పరిమితం అయింది. సువేందు అధికారి రెండు చోట్ల పోటీ చేశారు. నందిగ్రామ్, భవానీపూర్ నుంచి ఆయన బరిలో నిలిచారు. భవానీపూర్ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రాతినిధ్యం వహించిన నియోజకవర్గం కావ టం విశేషం. సువేందు భవానీపూర్‌లో మమతాపై 15 వేల ఓట్ల మెజార్టీతో గెలుపు సాధించారు.

# మాజీ మంత్రి గంగుల కమలాకర్ హౌస్ అరెస్ట్!

**మన దునియా,కరీంనగర్ జిల్లా: మే 09**



కరీంనగర్ జిల్లాలో ఒక్కసారిగా రాజకీయ వాతావరణం వేసవి ఎండ లాగా వేడెక్కింది, మాజీ మంత్రి గంగుల కమ లాకర్ ను పోలీసులు గృహ నిర్బంధం చేశా రు. దీంతో జిల్లాలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి.. బిజెపి శ్రేణుల దాడికి నిరస నగా బిఆర్ఎస్ పార్టీ నేడు కరీంనగర్ జిల్లా బంద్ కు పిలుపు నిచ్చింది. కరీంనగర్ జిల్లా బంద్ కు పిలుపు ఇవ్వడంతో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. తాజాగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద పాడి కౌశిక్ రెడ్డి, వాహనంపై దాడి జరిగిన నేపథ్యంలో టిఆర్ఎస్ శ్రేణులు శనివారం బంద్ కు పిలుపునిచ్చాయి. వాణిజ్య వ్యాపార సంస్థలు విద్యాసంస్థ లు స్వచ్ఛందంగా బంధు చేయాలని టిఆర్ఎస్ శ్రేణులు ఒకరోజు ముందు నుండి పిలుపుని చ్చాయి. దీనికి వ్యతిరేకంగా బిజెపి నాయకులు బంద్ ను విఫలం చేయాలని, వ్యాపార సంస్థలకు మీకు అండగా మేముంటాం మీరు సజావుగా వ్యాపారం చేసుకొని దుకాణాలు తెరవాలని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో కరీంనగర్ పట్టణంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. నగర వ్యాప్తంగా పోలీసులు భారీగా మోహరించి నాయకులను ముందస్తుగానే అరెస్టు చేశారు. నగరంలో ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా పోలీసులు భారీగా మోహరించి కార్యకర్తలను నాయ కులను ఎక్కడికక్కడ అడ్డుకుంటున్నారు.

# పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సువేందు అధికారి

**మన దునియా,కోల్‌కతా,మే 09**




పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ ప్రభుత్వం కొలువుదీరింది. రాష్ట్ర 9వ ముఖ్యమంత్రిగా సువేందు అధికారి ప్రమాణ స్వీకారం చేశారు. అగ్నిమిత్ర పాల్, దిలీప్ ఘోష్, అశోక్ కిర్తానియా, నిశిత్ ప్రామాణిక్, క్షుదిరామ్ టుడు మంత్రులుగా ప్రమాణం చేశారు. కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్స్‌లో శనివారం జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్రమంత్రులు పాల్గొన్నారు.

మమతాపై గెలుపు..

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ప్రభంజనం సృష్టించిన సంగతి తెలిసిందే. బీజేపీ 207 స్థానాల్లో ఘన విజయం సాధించింది. అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీ 80 సీట్లకే పరిమితం అయింది. సువేందు అధికారి రెండు చోట్ల పోటీ చేశారు. నందిగ్రామ్, భవానీపూర్ నుంచి ఆయన బరిలో నిలిచారు. భవానీపూర్ పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రాతినిధ్యం వహించిన నియోజకవర్గం కావటం విశేషం. సువేందు భవానీపూర్‌లో మమతాపై 15 వేల ఓట్ల మెజార్టీతో గెలుపు సాధించారు..

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

# విలేజ్ సెక్రటరీల బదిలీలకు గ్రీన్ సిగ్నల్ !

**రాష్ట్రవ్యాప్తంగా 1,213 పోస్టులు ఖాళీ**
**15వ తేదీలోగా ఆప్షన్లు ఇవ్వాలని ఆదేశం**

**మన దునియా,హైదరాబాద్:మే 09**

రాష్ట్రంలో పంచాయతీ కార్యదర్శుల బదిలీలకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ట్రాన్స్ఫర్లకు సంబంధించి 15వ తేదీలోగా ఆప్షన్ ఫారాలు అందజేయాలని జిల్లా అధికారులను పం చాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆదేశించింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం.. ప్రస్తుత స్థానంలో మూడేండ్ల సర్వీస్ పూర్తి చేసుకున్న వారు బదిలీలకు దరఖాస్తు చేసుకోవచ్చు. కంపల్సరీ ట్రాన్స్ఫర్ పరి ధిలోకి వచ్చేవారు, భార్యాభర్తలు ఒకే చోట పనిచే సేందుకు బదిలీ కోరుకునేవారు, వ్యక్తిగత అభ్యర్థన మేరకు బదిలీ కావాలనుకునేవారు తమ ఆప్షన్లను తెలియజేయవచ్చు. కాగా, అర్హులైన పంచాయతీ కార్యదర్శుల నుంచి నిర్దేశిత ఫార్మాట్లో దరఖాస్తు లు స్వీకరించి, ధ్రువీకరించాక 15వ తేదీ సాయంత్రంలోపు కమిషనర్ కార్యాలయానికి పంపాలని సూచించింది.

అత్యధికంగా నల్గొండ జిల్లాలో 85 పోస్టులు ఖాళీ

రాష్ట్ర వ్యాప్తంగా 12,760 గ్రామ పంచాయతీలు ఉండగా.. 2026 మే ఒకటి నాటికి 1,213 కార్య దర్శి పోస్టులు ఖాళీగా ఉన్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. అత్యధికంగా నల్గొండ జిల్లాలో 85 పోస్టులు ఉండగా.. కుమ్రంభీం జిల్లాలో 78, కామారెడ్డిలో 68, జనగామ 64 ఖాళీలు ఉన్నాయి. అత్యల్పంగా సంగారెడ్డిలో 12, హన్మకొండ, వరంగల్, మంచిర్యాల జిల్లాలో 14 చొప్పున ఖాళీగా ఉన్నాయి. ఇదిలా ఉండగా.. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో అసలు గ్రామ పంచాయతీలే లేకపోయినా... ఇక్కడ 18 ఖాళీలు చూపడం చర్చనీయాంశంగా మారింది. అలాగే జోన్లవారీగా ఖాళీల వివరాలను సైతం ప్రక టించింది. కాళేశ్వరం జోన్ లో 208, బాసర జోన్ లో 126, రాజన్న సిరిసిల్ల జోన్ లో 216, భద్రాద్రి జోన్ లో 164, యాదాద్రి జోన్ లో అత్యధికంగా 258 ఖాళీలు ఉన్నాయి. చార్మినార్ జోన్ లో అత్యల్పంగా 81 ఖాళీలు, జోగులాంబ జోన్ లో 160 ఖాళీలు ఉన్నాయి..

## నూతన వధూ వరులను ఆశీర్వదించి మరియు అన్నప్రాసన వేడుకలో పాల్గొన్న మాజీ జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి మరియు మాజీ మావోయిస్టు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి బడే దామోదర్





**మన దునియా, వాజేడు, మే9**

ములుగు జిల్లాలోని ప్రగల్ల పెల్లి గ్రామంలోని పాయం ప్రేమ్ కుమార్ వెడ్స్ లహరి లను ఆశీర్వదించి అన్నప్రాసన వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించినారు వారితో పాటు జిల్లా నాయకులు జగదీష్ మురుమూరు గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ పూసం నరేష్ పిఏసిఎస్ డైరెక్టర్ పాయం దయాల్ శంకర్ బి ఆర్ ఎస్ వి జిల్లా నాయకులు కొమరం సిద్దు తదితరులు పాల్గొన్నారు

## కన్నాయిగూడెం గురుకుల పాఠశాలలో రెండవ స్థానాన్ని సంపాదించిన పేరూరు గ్రామానికి చెందిన ఎర్రావుల రాఘవి

**మన దునియా, వాజేడు, మే 9**




పేదరికాన్ని జయించి ప్రతిభను సాటిన రాఘవి అను విద్యార్థిని సన్మానించిన రాష్ట్ర మంత్రి సీతక్క కటిక పేదరికం తండ్రికి పక్షవాతం తల్లి కూలి పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న క్లిష్ట పరిస్థితులు ఉన్నప్పటికీ ములుగు జిల్లా వాజేడు మండలం పేరూరు గ్రామానికి చెందిన ఎర్రవుల రాఘవి చదువుపై దృష్టి కోల్పోకుండా పదో తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ఎందరుకో స్ఫూర్తిగా నిలిచింది కన్నాయిగూడెం గురుకుల పాఠశాలలో విద్యాభ్యసిస్తున్న రాఘవి అత్యుత్తమ స్థాయిలో రెండో ర్యాంకు సాధించి గ్రామానికి గర్వకారణంగా నిలిచింది ఆమె ప్రతిభ గుర్తించిన రాష్ట్ర మంత్రి సీతక్క శనివారం శాలువతో ఘనంగా సన్మానించి అభినందించారు భర్త అనారోగ్యంతో ఉన్న కూలి పనులకు వెళ్తూ కుమార్తెను ఉన్నత చదువులు చదివించాలని సంకల్పంతో ముందుకు నడిపిన స్వరూప తల్లి రేక్కడితే గాని డొక్కాడని చాలీసాలని పరిస్థితులలో కూడా ఆడపిల్లని చూడక చదువును ముందుకు నడిపించిన తల్లి బలమైన ఆశయమును నిలబెట్టిన కూతురు కడుపేదరికమైన కుటుంబానికి ప్రభుత్వాం సాధ్యమైనంతవరకు సహాయ సహకారాలు అందించాలని కోరుకుంటున్నారు.

# అనుభవ లేమి.. అవగాహన ఏదీ?

**విజయ్ తీరుపై విశ్లేషకుల్లో చర్చ**
**మద్దతు కోరుతూ వాట్సాప్ లెటర్**
**గవర్నర్‌కూ అదే రీతిలో సమాచారం**
**రంగంలోకి ఏఐసీసీ చీఫ్ ఖర్గే ఎంట్రీ**
**మెత్తబడిన సీపీఐ, సీపీఎం, వీసీకే**

**మన దునియా,తమిళనాడు:మే 09**




రెండేళ్ల క్రితం ఆవిర్భవించి, తొలి అసెంబ్లీ ఎన్నికలను ఎదుర్కొన్న టీవీకే పార్టీ.. తాజా ఫలితాల్లో అధికారానికి స్వల్పదూరాన నిలిచిపోయి, 4 రోజుల నుంచి 6 సీట్ల మద్దతు సాధించలేక నానా తంటాలు పడింది. దీనికి ఆ పార్టీ అనుభవరాహిత్యమే ప్రధానంగా కనిపిస్తోందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఎన్నికల ఫలితాలు వచ్చిన తొలిరోజునే తమ కూటమిలోకి చేర్చుకోవాలని భావించిన పార్టీల అధినేతలతో టీవీకే నేతలు నేరుగా భేటీ అయి ఉంటే పరిస్థితి ఇంతవరకు వచ్చి ఉండేది కాదని అభిప్రాయపడ్డారు. కానీ, ప్రభుత్వ ఏర్పాటుకు మద్దతు కోరుతూ 'కామన్ లెటర్' సిద్ధం చేసి, ఆయా పార్టీల నేతలకు టీవీకే వాట్సాప్ చేసింది. దీంతో టీవీకేకి తామంటే లెక్కలేదన్న భావనతో ఆయా పార్టీల నేతలు మౌనంగా ఉండిపోయారు. అయితే, పరిస్థితి చేయిదాటుతోందని గ్రహించి.. గురువారం సీపీఐ, సీపీఎం, వీసీకే, ఐయూఎంఎల్ వంటి పార్టీల నేతలను టీవీకే నేతలు నేరుగా కలిసి మద్దతు కోరారు. అప్పటి నుంచే ఆయా పార్టీలు మద్దతు గురించి ఆలోచించడం ప్రారంభించాయి.తమకు మద్దతు ఇచ్చే పార్టీలేవి?.. ఆయా పార్టీలతో భావసారూప్యత ఉందా?.. బలాబలాలేంటి?.. అన్న అంశమే ప్రస్తావించకుండా ఏదో నాలుగు పార్టీలకు లేఖ పంపించాం.. అవే వచ్చేస్తాయన్న ధీమాతోనే విజయ్ ఉండిపోయారు. పార్టీలను కూడగట్టడంలో విజయ్ కనీసం కాంగ్రెస్ సహకారం కూడా తీసుకోలేదని తెలిసింది. కానీ, గవర్నర్ రెండుసార్లు తిరస్కరించడం, పరిస్థితి చేయిదాటుతుండడంతో చివరి నిమిషంలో కాంగ్రెస్ సాయం కోరినట్లు సమాచారం. తమిళనాట విజయ్‌కు మద్దతిచ్చే పార్టీ కానరాకపోవడంతో కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే రంగంలోకి దిగినట్లు తెలిసింది. ఆయనే స్వయంగా సీపీఐ, సీపీఎం, వీసీకే పార్టీల నేతలతో మాట్లాడారు. ఆ తర్వాత ఆయా పార్టీల నేతలు మెత్తబడినట్లు విశ్వసనీయ సమాచారం. నిజానికి అన్నాడీఎంకే నుంచి టీవీకేలో చేరిన కేఏ సెంగోట్టయ్యన్‌కు మాత్రమే రాజకీయ, పాలనాపరమైన అనుభవం ఉంది. మరో పదిమంది గతంలో అసెంబ్లీకి వెళ్లిన వారు ఉన్నారు. మిగిలిన వారంతా కొత్త నేతలే కావడంతో టీవీకేలో అనుభవరాహిత్యం కొట్టొచ్చినట్లు కనిపించింది.

గవర్నర్‌కు ఈ-మెయిల్

గవర్నర్ వ్యవహారంలో కూడా టీవీకే నిర్లక్ష్యం కనిపించింది. సహజంగా ఎన్నికల ఫలితాలు వచ్చాక.. అతి పెద్ద పార్టీగా అవతరించిన పార్టీ శాసనసభాపక్షం సమావేశమై తమ నేతను ఎన్నుకుంటుంది. ఆ పార్టీకి చెందిన సీనియర్ నేత నేరుగా లోక్‌భవన్‌కు వెళ్లి ఆ విషయాన్ని గవర్నర్‌కు వివరిస్తారు. గవర్నర్ లేనిపక్షంలో ఆయన కార్యదర్శికి అయినా లేఖ అందిస్తారు. అనంతరం పార్టీ అధినేత లోక్‌భవన్‌కు వెళ్లి అధికారికంగా తమ ఎమ్మెల్యేల జాబితాతో కూడిన లేఖను గవర్నర్‌కు అందజేస్తారు. కానీ, టీవీకే మాత్రం గవర్నర్‌కు ఈ-మెయిల్ ద్వారా లేఖ పంపించింది. దాంతో గవర్నర్ కార్యాలయం కూడా అదే రీతిలో స్పందించింది. రెండుసార్లు విజయ్ గవర్నర్‌ను కలుసుకున్న తరువాత.. లోక్‌భవన్‌లో ఏం జరిగిందో చెప్పే వారే లేకుండా పోయారు. దీంతో మీడియా కూడా తమకు తోచింది ప్రచారం చేసింది. ఆఖరికి లోక్‌భవన్.. గవర్నర్ ఎమ్మెల్యేల సంఖ్యాబలాన్ని అడిగారని ప్రకటన జారీ చేస్తే గానీ.. లోపల ఏం జరిగిందో తెలియలేదు.

మద్దతు కోసం వాట్సాప్ లేఖా?: వీసీకే

ప్రభుత్వ ఏర్పాటుకు మద్దతు కోరుతూ టీవీకే నేతలు వాట్స?ప్‌లో లేఖ పంపించారని, ఇదేం సంప్రదాయమని వీసీకే ప్రధాన కార్యదర్శి చిందనై సెల్వన్ ప్రశ్నించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తగిన మద్దతు లభించదని తెలిపోయాకే టీవీకే నేతలు నేరుగా తమ వద్దకు వచ్చి మద్దతు కోరారని తెలిపారు..

# నెట్టింట అన్నాడీఎంకే చీఫ్ పోస్టు.. తమిళనాడులో మరింత పెరిగిన ఉత్కంఠ

**మన దునియా,ఇంటర్నెట్ డెస్క్: మే 09**




తమిళనాట రాజకీయాలు అంతకంతకూ ఉత్కంఠను పెంచేస్తున్నాయి. విజయ్ సారథ్యంలోని టీవీకే పార్టీకి ఇప్పటికే కాంగ్రెస్, సీపీఎం, సీపీఐ మద్దతు ప్రకటించాయి. ఇక వీసీకే మద్దతు ప్రకటిస్తుందా? లేదా? అన్న ఉత్కంఠ సర్వత్రా నెలకొంది. ఈ నేపథ్యంలో అన్నాడీఎంకే చీఫ్ నెట్టింట పెట్టిన పోస్టు పరిస్థితిని మరింత రసవత్తరంగా మార్చింది. ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న పార్టీకి అభినందనలు చెబుతూ పళనిస్వామి నెట్టింట పోస్టు పెట్టారు. 'ఇటీవల ముగిసిన 17వ అసెంబ్లీ ఎన్నికల్లో వివిధ పార్టీల నేతలు విజయం సాధించారు. ఈ క్రమంలో ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న పార్టీకి నా శుభాకాంక్షలు' అని పళనిస్వామి పోస్టు పెట్టారు. కానీ ఆ పార్టీ పేరు మాత్రం తన పోస్టులో ఎక్కడా పేర్కొనలేదు. దీంతో, తమిళనాడులో తదుపరి ఏం జరుగుతుందో అన్న చర్చ పతాకస్థాయికి చేరుకుంది. ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన మద్దతు విజయ్‌కు ఉందన్న భావం ప్రతిపక్షంలో ఉందనేందుకు పళనిస్వామి పోస్టు ఒక సంకేతమని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. అయితే, డీఎంకే వ్యతిరేక పార్టీలు, టీవీకే మధ్య తెరవెనుక మరిన్ని చర్చలు జరుగుతున్నాయనేందుకూ ఇదో సంకేతమని మరికొందరు కామెంట్ చేస్తున్నారు. ప్రస్తుత సందిగ్ధ స్థితి సంక్షోభం స్థాయికి చేరకూడదనే అభిప్రాయం పార్టీల్లో కనిపిస్తోందని అంటున్నారు. అయితే, తమ నాయకుడే సీఎం అవుతారంటూ అంతకుముందు ఒక అన్నాడీఎంకే ఎంపీ కామెంట్ చేయడం పరిస్థితిని మరింత ఉత్కంఠ భరితంగా మార్చింది. ఇక తమ నిర్ణయాన్ని నేటి సాయంత్రం ప్రకటిస్తామని వీసీకే పార్టీ పేర్కొంది..

# కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడి పై ఫోక్సో కేసు నమోదు?

**మన దునియా,హైదరాబాద్:మే 09**

కేంద్ర మంత్రి బండి సంజయ్, కుమారుడు బండి భగీరథ్ పై ఫోక్సో కేసు నమోదు అయినట్లు తెలుస్తోం ది, తనతో బలవంతం గా మద్యం తాగించి అత్యాచారం చేశాడని బండి భగీరథ్ పై 17 ఏళ్ల మైనర్ బాలిక ఫిర్యాదు చేసింది, శుక్రవారం రాత్రి బాలిక ఇచ్చిన ఫిర్యాదు ఆధా రంగా హైదరాబాద్ బషీరాబాద్, పోలీసు లు కేసు నమోదు చేసినట్లు సమాచారం. నగరంలోని మోహినా బాద్ ఫామ్ హౌస్ లో ఏప్రిల్ 31న ఈ ఘట న జరిగినట్లు మైనర్ బాలిక ఫిర్యా దులో పేర్కొంది. అయితే మొదట మంత్రి కొడుకు పై కేసు నమోదు చేయడానికి పోలీసులు నిరాకరించి నట్లు తెలుస్తోంది, బాలిక తల్లిదండ్రులు గట్టిగా పట్టుపట్టడం తో చివరికి పోలీసులు కేసు నమోదు చేసినట్లు సమాచారం.

బండి సంజయ్ కుమారుడు భగీరథ్ మరో వాదన!

ఆ అమ్మాయి కుటుంబం తనపై అసత్య ఆరోపణలు చేస్తూ బ్లాక్‌మెయిల్ చేయడం మొదలు పెట్టిందని భగీరథ్ ఎఫ్ఐఆర్‌లో పేర్కొ న్నారు. పెళ్లి చేసు కోకపోతే వేధింపుల కేసు పెడతామని బెదిరించారు. అంతేకాకుండా భారీ మొత్తంలో డబ్బు డిమాండ్ చేశారు. భయంతో నేను ఇప్పటికే వారి తండ్రికి రూ. 50 వేలు ఇచ్చా ను. అయినప్పటికీ వేధింపులు తగ్గలేదు. రూ. 5 కోట్లు ఇవ్వక పోతే బాలిక తల్లి ఆత్మహత్య చేసు కుంటుందని నన్ను మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నారు" అని ఆయన ఫిర్యాదులో వివరించారు. ప్రస్తుతం పోలీసులు ఇరువర్గాల ఫిర్యాదు లను స్వీకరించి విచారణ చేపట్టారు. ఈ వ్యవహారంలో మరిన్ని నిజానిజాలు తెలియాల్సి ఉంది.



# అఖండ రామనామ పారాయణ మహోత్సవము అద్భుతం మహాద్భుతం









**మన దునియా. హనుమకొండ:**

దివి 9-5-2026 శనివారము రోజున ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం పద్మాక్షి రోడ్ హనుమకొండ నందు స్వామివారికి ఉదయము పంచామృత అభిషేకము 1001 వడలతో వనమాల సహస్రనామార్చనతో ఆకు పూజ అలంకరణ అర్చనలు దేవాలయ అర్చకులు ఆరుట్ల రామాచార్యులు భాస్కరాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించినారు బ్రహ్మోత్సవాల 8 రోజు అఖండ రామనామ పారాయణ మహోత్సవం ఈరోజు ఉదయం 6 గంటల నుండి రేపు ఉదయం 6 గంటల వరకు రామనామ పారాయణం జరపబడును ఇ కార్యక్రమంలో ఏడవ డివిజన్ మాజీ కార్పొరేటర్ వేములవాసు పాల్గొన్నారు కమిటీ అధ్యక్షులు గందె కృష్ణ ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల రవికుమార్ కరు దశరథ గంద్రతి సుధాకర్ పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు కార్యక్రమ అనంతరము బిక్ష ఏర్పాట్లు చేయనిది దాదాపు 500 మందికి హనుమాన్ స్వాములకు బిక్ష ఏర్పాటు చేసినాము ఈ కార్యక్రమంలో స్వాములు భక్తులు పాల్గొన్నారు. మన దునియా న్యూస్ పేపర్ సంస్థను గుడికి ఆహ్వానించి శాలువాతో సత్కరించి గుడి కమిటీ సన్మానం చేసినారు వేముల శ్రీనివాస్ గారు కృష్ణ స్వామి గారు రవికుమార్ గారు సుధాకర్ స్వామి గారు తదితరులు పాల్గొన్నారు

# ఎండలో ఎండుతున్న కూలీలు!







**కనీస సౌకర్యాలు కరువు.**

**అధికారులు నిర్లక్ష్యం పై సర్వత విమర్శలు...**

**టెంట్లు లేవు, త్రాగునీరు లేదు. ఉపాధి కూలీల అవస్థలు ఉపాధి పనులు నిర్లక్ష్యం బట్టబయలు..**

**ఉమ్మడి, నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:మన దునియా ,స్పందన**

నిజామాబాద్ జిల్లా మోపాల్ మండలం ఉపాధి కూలీలకు త్రాగునీరు, టెంట్ ఏర్పాటు చేయాలి, ఉన్నతాధికారులు ఆదేశించిన, క్షేత్రస్థాయిలో ఏర్పాటు చేయకపోవడంతో మన దునియా పత్రికల్లో రావటంతో మోపాల్ మండల ఎంపీడీవో రాముల నాయక్, వెంటనే ఉపాధి కూలీలకు త్రాగునీరు, టెంట్ ఏర్పాటుచేసి, ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు కూడా అందుబాటులో ఉంచామని ఎలాంటి ఇబ్బందులు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని ఆయన ఉపాధి కూలీలను కోరారు. కిందిస్థాయి సిబ్బందికి ఇలాంటి మళ్లీ జరగకుండా చూసుకోవాలని ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లకు ఆయన హెచ్చరించారు. మళ్లీ మా దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఉపాధి కోసం ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వారితో జాగ్రత్త: సీపీ

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మన దునియా:**

ఉపాధి కోసం ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వారి పట్ల జాగ్రత్తలు పాటించాలని నిజామాబాద్? సీపీ సాయిచైతన్య సూచించారు. ఈ మేరకు శనివారం సీపీ ప్రకటన విడుదల చేశారు.ఉపాధి కోసం ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వారి పట్ల జాగ్రత్తలు పాటించాలని సీపీ సాయిచైతన్య సూచించారు. ఇతర రాష్ట్రాలు, జిల్లాలు లేదా ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడ పనిచేసే వారి పట్ల ఇంటి ఓనర్లు, దుకాణాల యజమాన్యాలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ మేరకు శనివారం సీపీ ప్రకటన విడుదల చేశారు.వారి పూర్తివివరాలు తెలుసుకున్నాకే.. ఉపాధి కోసం వచ్చే వ్యక్తుల పేరు, శాశ్వత చిరునామా, ఆధార్ కార్డు ప్రతులు, మొబైల్ నంబర్లు, కుటుంబ వివరాలు, పనిచేసే స్థలం, వచ్చిన తేదీ వంటి పూర్తివివరాలు తీసుకున్నాకే వారిని పనిలో పెట్టుకోవాలని సీపీ సూచించారు. అవసరమైతే స్థానిక పోలీస్ స్టేషన్‌లో కూడా వారి వివరాలు నమోదు చేయించాలని తెలిపారు. అద్దె ఇళ్లలో నివసించే వారు, నిర్మాణ పనుల్లో పనిచేసే కార్మికులు, హోటళ్లు, లాడ్జీలు, పరిశ్రమలు ఇతర వ్యాపార సంస్థల్లో పనిచేసే వారి వివరాలను యాజమాన్యాలు నిరంతరం పరిశీలిస్తూ ఉండాలని సూచించారు. ఎవరైనా అనుమానాస్పదంగా కనిపించినా, వారి ప్రవర్తనలో మార్పులు గమనించినా, చట్టవిరుద్ధ కార్యకలాపాలపై సమాచారం తెలిసినా వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. ప్రజల అప్రమత్తతతోనే నేరాలను అరికట్టడం, శాంతిభద్రతలను కాపాడడం సులభమవుతుందని తెలిపారు. ప్రతిఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించి సమాజ భద్రతకు తోడ్పడాలన్నారు.




# ఇంధన్‌పల్లి ఫారెస్ట్ చెక్‌పోస్ట్‌లో ఫాస్ట్ ట్రాక్ ప్రారంభం

**స్థానిక వాహనాలకు మినహాయింపు -- అపోహలు వద్దని ఎఫ్ఆర్‌వో లక్ష్మీనారాయణ స్పష్టం**




**ఖానాపూర్ ఆర్సి మన దునియా ప్రతినిధి మే; 09.**

నిన్న అనగా 08-05-2026 రోజున ఖానాపూర్ ఎమ్మెల్యే గౌరవ వెడ్మ బొజ్జు పటేల్ ఇంధన్‌పల్లి ఫారెస్ట్ చెక్‌పోస్ట్ వద్ద ఫాస్ట్ ట్రాక్ సేవలను ప్రారంభించారు. ఇప్పటివరకు ఎన్విరాన్‌మెంట్ సెజ్ కోసం నగదు చెల్లించి రశీదు తీసుకోవాల్సి రావడంతో వాహనాలు కొంతసేపు నిలిచిపోయి ప్రయాణికులకు ఇబ్బందులు కలిగేవి. ఫాస్ట్ ట్రాక్ అమలుతో ఇకపై సమయం వృథా కాకుండా వాహనాలు సులభంగా వెళ్లగలవని అధికారులు తెలిపారు.ఎన్విరాన్‌మెంట్ సెజ్ కొత్తది కాదని, ఇదివరకు కూడా అమలులోనే ఉన్నదని అధికారులు స్పష్టం చేశారు. ఈ విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలకు గురికావాల్సిన అవసరం లేదన్నారు.దండేపల్లి, జన్నారం, ఉట్నూరు, కడం, దస్తురాబాద్ మండలాలకు చెందిన కార్లకు సెజ్ మినహాయింపు ఉంటుందని తెలిపారు. ఆయా మండలాలకు చెందిన వాహనాల నంబర్లు ఇప్పటికే నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఇంకా ఎవరి వాహనం నమోదు కాకపోయినా, వారు తమ వాహన ఆర్‌సీ, ఆధార్ కార్డు, ఫాస్ట్ ట్యాగ్ ఐడీలను చెక్‌పోస్ట్ లేదా రేంజ్ కార్యాలయంలో సమర్పించాలని ఇంధన్‌పల్లి ఎఫ్ఆర్‌వో సూచించారు. అదేవిధంగా అటవీ ప్రాంతంలో వన్యప్రాణుల సంచారం అధికంగా ఉండే కారణంగా వాహనదారులు స్పీడ్ లిమిట్ పాటిస్తూ నెమ్మదిగా ప్రయాణించాలని ఎఫ్ఆర్‌వో లక్ష్మీనారాయణ ఇంధన్‌పల్లి కోరారు.

# ఆర్టీసీ బస్సును ఢీకొన్న ఇసుక టిప్పర్.. పలువురికి గాయాలు

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మన దునియా:**

ఓవర్‌లోడ్‌తో అతివేగంగా వెళ్తున్న ఇసుక టిప్పర్ ఆర్టీసీ బస్సును ఢీకొంది. దీంతో పలువురు ప్రయాణికులు గాయపడ్డారు. వర్ని మండల కేంద్రంలో శనివారం ఈ ఘటన చోటు చేసుకుంది.బాన్సువాడ: ఓవర్‌లోడ్‌తో అతివేగంగా వెళ్తున్న ఇసుక టిప్పర్ ఆర్టీసీ బస్సును ఢీకొంది. దీంతో పలువురు ప్రయాణికులు గాయపడ్డారు. వర్ని మండల కేంద్రంలో శనివారం ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ఘటనతో కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

ఉద్రిక్త పరిస్థితులు..

స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బడా పహాడ్ నుంచి వర్ని వైపు వస్తున్న ఆర్టీసీ బస్సు మూలమలుపు వద్ద ఆగి ఉండగా, వర్ని నుంచి వేగంగా వస్తున్న ఇసుక టిప్పర్ అదుపుతప్పి బస్సును బలంగా ఢీకొట్టింది. దీంతో బస్సులో ఉన్న ప్రయాణికులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. కొందరు సీట్లకు తగిలి గాయపడగా, మరికొందరికి చేతులు, కాళ్లకు గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. గాయపడిన వారిని 108 అంబులెన్స్‌ల సహాయంతో సమీప ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

రాకపోకలకు అంతరాయం..

ప్రమాదం కారణంగా కొంతసేపు రాకపోకలకు అంతరాయం కలగడంతో పోలీసులు ట్రాఫిక్‌ను నియంత్రించారు. ప్రయాణికులు మాట్లాడుతూ.. బస్సు ఆగి ఉన్న సమయంలోనే టిప్పర్ వేగంగా వచ్చి ఢీకొట్టిందని తెలిపారు. డ్రైవర్ నిర్లక్ష్యంగా, అతివేగంగా వాహనం నడిపాడంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇసుక టిప్పర్లు ఓవర్‌లోడ్‌తో వేగంగా నడపడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రమాదానికి గల పూర్తి కారణాలపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.




మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## పెళ్లి మండపంలోనే రూ.1 కోటి భద్రతా కానుక.

**వధువుకు టర్మ్ ప్లాన్ బాండ్ అందించిన వరుడు**

**భీంపల్లి యువకుడి వినూత్న ఆలోచనకు ప్రశంసల వెల్లువ**



**మన దునియా ప్రతినిధి కమలాపూర్**

సాధారణంగా పెళ్లిళ్లలో బంగారం, నగదు, ఖరీదైన బహుమతులు ఇవ్వడం చూస్తుంటాం. కానీ హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం భీంపల్లి గ్రామానికి చెందిన శ్రీ బండ మల్లికార్జున్ మాత్రం అందరికీ భిన్నంగా ఆలోచించారు. తన పెళ్లి వేడుకలో వధువుకు రూ.1 కోటి విలువైన టర్మ్ ప్లాన్ బాండ్‌ను కానుకగా అందించి అందరి దృష్టిని ఆకర్షించారు.టాటా ఏఐఏ సంస్థలో పనిచేస్తున్న మల్లికార్జున్, ప్రేమ అంటే కేవలం మాటలు కాదు... జీవితాంతం భద్రత కల్పించే బాధ్యత కూడా అని చాటి చెప్పారు. పెళ్లి రోజునే జీవిత భాగస్వామి భవిష్యత్తు కోసం ఆర్థిక రక్షణను అందించడం ద్వారా సమాజానికి గొప్ప సందేశాన్ని ఇచ్చారు.ఈ వినూత్న కానుకపై పెళ్లి వేడుకకు హాజరైన బంధువులు, స్నేహితులు, గ్రామస్తులు ప్రశంసలు కురిపించారు. "ఇది నిజమైన బాధ్యతాయుతమైన ప్రేమకు నిదర్శనం" అంటూ అభినందించారు.సాంప్రదాయ బహుమతులకు భిన్నంగా జీవిత భద్రతను కానుకగా ఇవ్వడం యువతకు ఆదర్శంగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.ఈ ఆలోచనకు మార్గదర్శకత్వం వహించిన పార్టనర్ శ్రీమతి ఎలుగం శ్రీలత, బిజినెస్ అసోసియేట్ లీడర్ శ్రీమతి అరుకాల లావణ్య సేవలను కూడా పలువురు అభినందించారు.

## కాంగ్రెస్ హయంలోనే ఇండ్ల అభివృద్ధి: టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి తూముల భుజంగరావు



పెన్ పహాడ్ మండలం దూపహాడ్ గ్రామానికి చెందిన మాతంగి సైదులు ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశానికి టీపీసీసీ కార్యదర్శి తూముల భుజంగరావు ముఖ్య అతిథిగా విచ్చేసి నూతన గృహ ప్రవేశం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ హయంలోనే అభివృద్ధి జరుగుతుందని తెలిపారు.మొదటి విడత ఇందిరమ్మ ఇళ్లు వచ్చిన ప్రతి ఒక్కరూ త్వరగా పూర్తి చేయాలని అన్నారు.రెండో విడతలో ఇందిరమ్మ ఇళ్లు అర్హులైన ప్రతి ఒక్కరికీ సొంతింటి కల నేరవేరనుందని ఆయన అన్నారు.ఈ గృహ ప్రవేశానికి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆర్తి కేశవులు, గ్రామ సర్పంచ్ నన్నేపంగ కమలమ్మ ,గ్రామ శాఖ అధ్యక్షులు మేకల మధు,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పిన్నాని కోటేశ్వరరావు ,వార్డు సభ్యులు ,గ్రామ సీనియర్ నాయకులు,కార్యకర్తలు,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ పండ్లను పొరపాటున కూడా ఫ్రిడ్జ్‌లో పెట్టకండి..

రోజువారీ ఆహారంలో పండ్లకు ప్రత్యేక స్థానం ఉంటుంది. ఇవి శరీరానికి శక్తిని అందించడమే కాక.. ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుంటే రోజూ తీసుకోవాల్సినవే. అయితే కొందరు ఎక్కువ రోజులు నిల్వ ఉంచేందుకు ఫ్రిడ్జ్ సహాయాన్ని తీసుకుంటారు. కానీ కొన్ని రకాల పండ్లను ఫ్రిడ్జ్ లో నిల్వ ఉంచడం వల్ల పోషకాలు తగ్గిపోతాయి. అంతేకాదు వాటి సహజమైన రుచి, నాణ్యత కూడా తగ్గిపోతుంది. వేసవిలో ఎక్కువగా కనిపించే పుచ్చకాయను చాలా మంది ఫ్రిడ్జ్ లో నిల్వ చేస్తారు. కానీ దీని తేమ, పోషక విలువలు గది ఉష్ణోగ్రతలోనే బాగుంటాయి. ఫ్రిడ్జ్ లో ఉంచినప్పుడు ఇందులో ఉండే లైకోపిన్, బీటా కెరోటిన్ వంటి యాంటీఆక్సిడెంట్లు పని చేయలేకపోతాయి. అందువల్ల పుచ్చకాయను ఫ్రిడ్జ్ లో కాకుండా గది ఉష్ణోగ్రతలో నిల్వ చేయాలి.మార్కెట్‌లో లభించే మామిడిపండ్లలో చాలా భాగం ఇథలీన్ వాయువుతో మగ్గించబడుతుంటాయి. అలాంటి పండ్లు ఫ్రిడ్జ్ లో ఉంచితే అవి త్వరగా నల్లబడిపోతాయి. మామిడి ఇంకా మగ్గని దశలో ఉంటే గది ఉష్ణోగ్రతే మంచి పరిష్కారం. పండిన తరువాత కొంతసేపు నిల్వ ఉంచాలంటే ఫ్రిడ్జ్ లో పెట్టవచ్చు కానీ ఎక్కువసేపు ఉంచకపోవడం ఉత్తమం.అరటిపండ్లను చల్ల ప్రదేశాల్లో ఉంచినప్పుడు అవి త్వరగా రంగు మారి నలుపు అవుతాయి. ఫలితంగా అందవిహీనంగా మారిపోతాయి. పైగా రుచి కూడా తగ్గిపోతుంది. కనుక అరటిపండ్లను గదిలో ఉంచితేనే అవి సన్నగా ఉండి రుచికరంగా ఉంటాయి. పండని అవకాడోను ఫ్రిడ్జ్‌లో పెట్టినప్పుడు అది సమయానికి మగ్గకపోవచ్చు. కాస్త మగ్గిన తర్వాత ఫ్రిడ్జ్‌లో ఉంచితే కొంతకాలం నిల్వ ఉంటుంది. కానీ రుచి మెత్తబడకుండా ఉండాలంటే గది ఉష్ణోగ్రతే మేలు చేస్తుంది.చల్లదనంలో ఉంచిన ద్రాక్ష పండ్లు తేమ కోల్పోయి త్వరగా వాడిపోతాయి. ఫలితంగా రుచి తగ్గిపోతుంది. గది ఉష్ణోగ్రతలో ఉంచితే ఇవి తాజాగా ఉంటాయి. అయితే ఎక్కువ రోజులు నిల్వ ఉంచే అవసరం ఉంటే ఎయిర్‌టైట్ డబ్బాలో వేసి ఫ్రిడ్జ్ లో పెట్టడం మంచిది. పీచ్ పండ్లు సున్నితంగా ఉండే తేమతో నిండినవి. ఫ్రిడ్జ్ లో ఉంచినప్పుడు వాటి తేమ తగ్గిపోతుంది. దీని వల్ల చర్మం కఠినంగా మారి రుచి బాగా తగ్గిపోతుంది. సహజంగా మగ్గే అవకాశం ఉండే స్థలంలో ఉంచడం ఉత్తమం. పైనాపిల్ పండిన తర్వాత గది ఉష్ణోగ్రతలోనే ఉంచడం మంచిది. చల్లదనంలో ఉంచినప్పుడు దీనిలోని తేమ పోయి రుచి తగ్గిపోతుంది.

# కమలాపూర్‌లో హనుమాన్ శోభాయాత్ర





**మన దునియా ప్రతినిధి కమలాపూర్**

హన్మకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో తీగల బావికుటీరం హనుమాన్ దీక్షపరుల ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా కమలాపూర్ గ్రామంలోని పనుగట్ల నుంచి తీగల బావికుటీరం వరకు భారీ హనుమాన్ శోభాయాత్రను భక్తిశ్రద్ధలతో చేపట్టారు.శోభాయాత్రలో హనుమాన్ దీక్షపరులు "జై శ్రీరామ్" నినాదాలతో మారుమోగించారు. డీజే సౌండ్స్‌కు అనుగుణంగా భక్తులు నృత్యాలు చేస్తూ ఉత్సాహభరిత వాతావరణాన్ని సృష్టించారు. గ్రామ వీధులన్నీ భక్తి పారవశ్యంతో కళకళలాడాయి.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పబ్బు సతీష్,గ్రామ పంచాయతీ పాలకవర్గం,హనుమాన్ దీక్ష బృదం,, తదితరులు పాల్గొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది

# నిజామాబాద్ జిల్లా లో గుట్కాపై చీత ఫోర్స్ మెరుపు దాడిలి






**అందజా 30 లక్షల విలువ చేసే గుట్కా ప్యాకెట్లు స్వాధీనం : పోలీస్ కమీషనర్ వెల్లడి**

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మన దునియా :**

బోధన్ మండలంలో ని ఆచన్ పల్లి గ్రామంలో చీతా ఫోర్స్ నిర్వహించిన మెరుపు దాడుల్లో రూ.30 లక్షల విలువ ఉన్న గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్టు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తెలిపారు. శనివారం సీపీ ఆదేశాల మేరకు సీసీఎస్ ఏసీపీ ఇన్ చార్జి మస్తాన్ అలీ ఆధ్వర్యంలో చీతా ఫోర్స్ మెరుపు దాడులు నిర్వహించారు. ఈ దాడులలో హెచ్కెజిఎన్ షాప్ దంపో పాటు హెచ్కెజిఎన్ మటన్ షాప్లో అక్రమంగా నిల్వ ఉంచిన భారీ మొత్తంలో గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన గుట్కా సరుకుల అంచనా విలువ సుమారు రూ.30 లక్షలు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ప్రజల ఆరోగ్యానికి హానికరమైన గుట్కా, నిషేధిత పొగాకు ఉత్పత్తుల విక్రయాలు, నిల్వలు, రవాణాపై పోలీస్ శాఖ కఠిన చర్యలు కొనసాగిస్తుందని అధికారులు హెచ్చరించారు. స్వాధీనం చేసుకున్న గుట్కా సరుకును తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం బోధన్ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ కి అప్పగించినట్లు తెలిపారు.

# మీ ఆరోగ్యం మీ చేతుల్లోనే



శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయి పెరిగినప్పుడు అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంటుంది. ఈ సమస్యలు ముఖ్యంగా ఆర్థరైటిస్, కిడ్నీ సంబంధిత వ్యాధుల రూపంలో కనిపిస్తాయి. అధిక యూరిక్ యాసిడ్ కారణంగా జాయింట్లలో నొప్పులు, వాపులు మొదలవుతాయి. గ్రీన్ కలర్ ఫుడ్స్ దినచర్యలో భాగం చేస్తే ఈ సమస్యను సహజంగా నివారించవచ్చు. పాలకూరలో శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇందులో ఉన్న మెగ్నీషియం శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిని సమతుల్యంగా ఉంచడంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. పాలకూరను రోజూ తీసుకోవడం వల్ల శరీరానికి పుష్కలమైన పోషకాలు అందించడమే కాక.. ఆరోగ్యాన్ని కాపాడేందుకు సహాయపడుతుంది.పచ్చి బఠానీలలో ఫైబర్ అధికంగా ఉంటుంది.. ఇది శరీరానికి కావలసిన శక్తిని అందిస్తుంది. వీటిలో ఉన్న యాంటీఆక్సిడెంట్లు శరీరాన్ని డిటాక్స్ చేయడంలో తోడ్పడతాయి. గౌట్ వంటి సమస్యలను తగ్గించడానికి ఈ బీన్స్ చాలా ఉపయోగపడతాయి.గ్రీన్ టీ శరీరంలోని హానికరమైన వ్యర్థాలను బయటకు పంపడంలో సహాయపడుతుంది. ఈ టీలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, ఆహ్లాదకరమైన రుచి యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గించడంలో తోడ్పడతాయి. ప్రతిరోజూ ఒక కప్పు గ్రీన్ టీ తాగడం వల్ల మంచి ఫలితాలు పొందవచ్చు. సెలరీలో ఉన్న పోషకాలు మూత్రపిండాల పనితీరును మెరుగుపరుస్తాయి. ఇది శరీరంలోని వాపును తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. యూరిక్ యాసిడ్ స్థాయిని సమతుల్యంగా ఉంచడంలో ఈ ఆకుకూర సహాయపడుతుంది. అవకాడోలో ఆరోగ్యకరమైన కొవ్వులు అధికంగా ఉంటాయి. ఈ పండు శరీరానికి అవసరమైన ఎనర్జీ అందించే ప్రక్రియను మెరుగుపరుస్తుంది. ఇది శరీరంలోని వ్యర్థ పదార్థాలను వెలుపలికి పంపడంలో సహాయపడుతుంది. యూరిక్ యాసిడ్ స్థాయిని తగ్గించడానికి అవకాడో ఉపయోగపడుతుంది. ఆస్పరాగస్‌లో ఫైబర్, ప్యూరిన్లు సమతుల్యంగా ఉంటాయి. ఇది శరీరంలోని హానికరమైన పదార్థాలను తగ్గించడంలో సహాయపడుతుంది. కాబట్టి ఆస్పరాగస్ ను తగిన మోతాదులో తీసుకోవడం మంచిది.గ్రీన్ బీన్స్ లో ప్యూరిన్లు తక్కువగా ఉంటాయి.. అందుకే ఇవి యూరిక్ యాసిడ్ స్థాయిని నియంత్రించడంలో సహాయపడతాయి.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం



# గంటకు 154 కి.మీ వేగం... ఐపీఎల్‌ను షేక్ చేస్తున్న యువ పేసర్ ఇతడే!

**ఐపీఎల్ 2026లో సంచలనంగా మారిన గుజరాత్ పేసర్ అశోక్ శర్మ**

**గంటకు 150 కి.మీ పైగా వేగంతో నిలకడగా బౌలింగ్**

**రాజస్థాన్‌పై 154.2 కి.మీ వేగంతో ఈ సీజన్‌లో ఫాస్టెస్ట్ బాల్ నమోదు**

**బ్రెట్ లీ, డేల్ స్టెయిన్‌ల నుంచి స్ఫూర్తి పొందినట్లు వెల్లడి**

**కోచ్ ఆశిష్ నెహ్రా మార్గదర్శకత్వంలో రాటుదేలుతున్న యువ బౌలర్**

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026 సీజన్ మరో భారత యువ పేస్ బౌలర్‌ను వెలుగులోకి తెచ్చింది. గుజరాత్ టైటాన్స్ తరఫున ఆడుతున్న 23 ఏళ్ల అశోక్ శర్మ, తన అసాధారణ వేగంతో అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాడు. నిలకడగా గంటకు 150 కిలోమీటర్లకు పైగా వేగంతో బంతులు సంధిస్తూ, ఈ టోర్నమెంట్‌లో సరికొత్త సంచలనంగా మారాడు. అతని బౌలింగ్‌లో కేవలం వేగమే కాదు, ప్రత్యర్థి బ్యాటర్లను భయపెట్టే నిర్భయమైన తత్వం కూడా కనిపిస్తోంది.ఇటీవల రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో అశోక్ శర్మ తన సత్తా ఏంటో పూర్తిస్థాయిలో చూపించాడు. ఆ జట్టు బ్యాటర్ ధ్రువ్ జురెల్‌కు సంధించిన ఓ బంతి ఏకంగా 154.2 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్లింది. ఇది ఈ ఐపీఎల్ సీజన్‌లో నమోదైన అత్యంత వేగవంతమైన బంతి మాత్రమే కాదు, ఐపీఎల్ చరిత్రలోనే వేగవంతమైన బంతుల్లో ఒకటిగా నిలిచింది. ఈ ప్రదర్శనతో అతను ఒక్కసారిగా వార్తల్లో నిలిచాడు.

చిన్ననాటి కల నిజమైంది

చిన్నప్పుడు ఆస్ట్రేలియా దిగ్గజం బ్రెట్ లీ, దక్షిణాఫ్రికా స్టార్ డేల్ స్టెయిన్‌ల బౌలింగ్‌ను చూసి తాను కూడా వారిలాగే 150 కి.మీ. వేగంతో బంతులు వేయాలని కలలు కన్నట్లు అశోక్ శర్మ తెలిపాడు. “ఒక ఫాస్ట్ బౌలర్ కెరీర్‌లో 150 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్ చేయడం చాలా పెద్ద విషయం. ఆ మార్క్‌ను అందుకోవాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. ఇప్పుడు ఆ అనుభూతిని నేను పొందుతున్నాను. నా చిన్ననాటి కల నెరవేరింది. అయితే, నా వ్యక్తిగత మైలురాళ్ల కంటే జట్టును గెలిపించడమే ప్రస్తుతం నా ముందున్న లక్ష్యం” అని అశోక్ వివరించాడు.

నెహ్రా మార్గదర్శకత్వం

తన ప్రదర్శన వెనుక గుజరాత్ టైటాన్స్ హెడ్ కోచ్ ఆశిష్ నెహ్రా పాత్ర ఎంతో ఉందని అశోక్ శర్మ కృతజ్ఞతగా చెప్పాడు. నెహ్రా మార్గదర్శకత్వంలో తన బౌలింగ్‌లో క్రమశిక్షణ, మ్యాచ్ పరిస్థితులను అర్థం చేసుకునే నైపుణ్యం మెరుగుపడిందని తెలిపాడు. “ఫాస్ట్ బౌలర్‌గా రాణించాలంటే ముందుగా టెస్ట్ మ్యాచ్ లెంగ్త్‌పై పట్టు సాధించాలని, ఆ లెంగ్త్‌లో ఆరు బంతుల్నీ ఒకేచోట వేసే నియంత్రణ వచ్చాకే యార్కర్లు, స్లోవర్ బంతుల వంటి ఇతర అస్త్రాలను ప్రాక్టీస్ చేయాలని నెహ్రా చెప్పిన సూచన నాకెంతో ఉపయోగపడింది” అని అశోక్ వెల్లడించాడు.

కఠినమైన ప్రయాణం... దక్కిన గుర్తింపు

రాజస్థాన్‌కు చెందిన అశోక్ శర్మను ఐపీఎల్ 2026 వేలంలో గుజరాత్ టైటాన్స్ రూ. 90 లక్షలకు కొనుగోలు చేసింది. గతంలో కోల్‌కతా నైట్ రైడర్స్, రాజస్థాన్ రాయల్స్ జట్లలో సభ్యుడిగా ఉన్నప్పటికీ, ఒక్క మ్యాచ్ ఆడే అవకాశం కూడా రాలేదు. అయితే, పట్టువదలకుండా దేశవాళీ క్రికెట్‌లో రాణించి, 2025-26 సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో 22 వికెట్లతో సత్తా చాటాడు. ఈ ప్రదర్శనే అతనికి ఐపీఎల్‌లో అసలైన అవకాశం కల్పించింది. ఈ సీజన్‌లో ఇప్పటివరకు ఆరు మ్యాచ్‌లు ఆడి 6 వికెట్లు పడగొట్టాడు. లక్నో సూపర్ జెయింట్స్‌పై 32 పరుగులకు 2 వికెట్లు తీయడం అతని అత్యుత్తమ ప్రదర్శన. అపారమైన వేగం, సరైన మార్గదర్శకత్వం తోడవడంతో అశోక్ శర్మ భారత క్రికెట్ భవిష్యత్ ఆశాకిరణంగా కనిపిస్తున్నాడు.




# గిల్, సాయి సుదర్శన్ మెరుపులు.. రాజస్థాన్ బౌలర్లు బేజారు

**జైపూర్ లో రాజస్థాన్ రాయల్స్ ఐ గుజరాత్ టైటాన్స్**

**టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న రాజస్థాన్**

**20 ఓవర్లలో 4 వికెట్లకు 229 పరుగులు చేసిన గుజరాత్**

జైపూర్ వేదికగా రాజస్థాన్ రాయల్స్‌తో జరుగుతున్న ఐపీఎల్ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ బ్యాటర్లు పరుగుల సునామీ సృష్టించారు. నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 229 పరుగుల భారీ స్కోరు సాధించారు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (84), సాయి సుదర్శన్ (55) అద్భుత అర్ధశతకాలతో చెలరేగడంతో గుజరాత్ ఈ భారీ స్కోరును నమోదు చేసింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన రాజస్థాన్ రాయల్స్ తాత్కాలిక కెప్టెన్ యశస్వి జైస్వాల్ బౌలింగ్ ఎంచుకున్నాడు. అయితే, అతని నిర్ణయం తప్పు అని నిరూపిస్తూ గుజరాత్ ఓపెనర్లు శుభ్‌మన్ గిల్, సాయి సుదర్శన్ ఆకాశమే హద్దుగా చెలరేగారు. రాజస్థాన్ బౌలర్లను దీటుగా ఎదుర్కొంటూ తొలి వికెట్‌కు 118 పరుగుల భారీ భాగస్వామ్యం నెలకొల్పారు. సాయి సుదర్శన్ 36 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్సర్లతో 55 పరుగులు చేయగా, కెప్టెన్ గిల్ 44 బంతుల్లో 9 ఫోర్లు, 3 సిక్సర్లతో 84 పరుగులు చేసి విధ్వంసం సృష్టించాడు. ఓపెనర్లు అందించిన శుభారంభాన్ని తర్వాత వచ్చిన బ్యాటర్లు కూడా సద్వినియోగం చేసుకున్నారు. ముఖ్యంగా చివర్లో వాషింగ్టన్ సుందర్ (20 బంతుల్లో 37 నాటౌట్), రాహుల్ తెవాటియా (4 బంతుల్లో 14 నాటౌట్) వేగంగా ఆడటంతో గుజరాత్ స్కోరు అమాంతం పెరిగింది. రాజస్థాన్ బౌలర్లలో దాదాపు అందరూ భారీగా పరుగులు సమర్పించుకున్నారు. ప్రధాన బౌలర్లు జోఫ్రా ఆర్చర్, తుషార్ దేశ్‌పాండే తీవ్రంగా నిరాశపరిచారు. బ్రిజేష్ శర్మ 2 వికెట్లు పడగొట్టినప్పటికీ 47 పరుగులు ఇచ్చాడు. రవీంద్ర జడేజా ఒక వికెట్ తీసి కాస్త పొదుపుగా బౌలింగ్ చేశాడు. దీంతో, సొంత మైదానంలో ఆడుతున్న రాజస్థాన్ ముందు గుజరాత్ 230 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది.



## గుజరాత్ టైటాన్స్ తో మ్యాచ్... రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ గా యశస్వి జైస్వాల్



**గుజరాత్ టైటాన్స్‌తో మ్యాచ్‌లో టాస్ గెలిచిన రాజస్థాన్ రాయల్స్**

**మొదట ఫీల్డింగ్ ఎంచుకున్న రాజస్థాన్ కెప్టెన్ యశస్వి జైస్వాల్**

**గాయం కారణంగా రియాన్ పరాగ్ దూరం.. జట్టులోకి హెట్మెయర్**

**గుజరాత్ జట్టులో మానవ్ సుతార్ స్థానంలో ప్రసిధ్ కృష్ణ**

**తాము కూడా బౌలింగ్ చేయాలనే అనుకున్నామన్న గుజరాత్ కెప్టెన్ గిల్**

జైపూర్‌లోని సవాయ్ మాన్‌సింగ్ స్టేడియంలో గుజరాత్ టైటాన్స్, రాజస్థాన్ రాయల్స్ మధ్య ఆసక్తికర పోరుకు రంగం సిద్ధమైంది. ఈ మ్యాచ్‌కు యువ సంచలనం యశస్వి జైస్వాల్ రాజస్థాన్ రాయల్స్‌కు కెప్టెన్‌గా వ్యవహరించడం విశేషం. టాస్ గెలిచిన జైస్వాల్ వెంటనే ఫీల్డింగ్ ఎంచుకున్నాడు.టాస్ అనంతరం జైస్వాల్ మాట్లాడుతూ.. “మేం బౌలింగ్ చేయాలని నిర్ణయించుకున్నాం. ఈ పిచ్ ఛేజింగ్‌కు అనుకూలంగా ఉంటుందని భావిస్తున్నాం. గత మ్యాచ్‌లో రియాన్ పరాగ్ గాయపడ్డాడు. అతని స్థానంలో షిమ్రాన్ హెట్మెయర్, అలాగే యశ్ రాజ్ పుంజా జట్టులోకి వచ్చారు” అని తెలిపాడు.మరోవైపు గుజరాత్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మాట్లాడుతూ.. తాము కూడా టాస్ గెలిస్తే బౌలింగ్ ఎంచుకునేవాళ్లమని చెప్పాడు. తుది జట్టులో ఒక మార్పు చేసినట్లు, మానవ్ సుతార్ స్థానంలో ప్రసిధ్ కృష్ణ తిరిగి వచ్చాడని పేర్కొన్నాడు. తొలి కొన్ని ఓవర్ల ఆటను బట్టి లక్ష్యాన్ని నిర్దేశిస్తామని, సాధారణ స్కోరు కంటే 10-15 పరుగులు అదనంగా చేసి బౌలర్లకు అండగా నిలవాలనుకుంటున్నట్లు వివరించాడు.గుజరాత్ టైటాన్స్

శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), సాయి సుదర్శన్, జోస్ బట్లర్ (వికెట్ కీపర్), నిశాంత్ సింధు, వాషింగ్టన్ సుందర్, జాసన్ హోల్డర్, రాహుల్ తెవాటియా, రషీద్ ఖాన్, అర్షద్ ఖాన్, కగిసో రబాడ, మహ్మద్ సిరాజ్.రాజస్థాన్ రాయల్స్

యశస్వి జైస్వాల్ (కెప్టెన్), ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), షిమ్రాన్ హెట్మెయర్, డొనోవన్ ఫెరీరా, రవీంద్ర జడేజా, శుభం దూబే, దసున్ షనక, జోఫ్రా ఆర్చర్, తుషార్ దేశ్‌పాండే, బ్రిజేష్ శర్మ, యశ్ రాజ్ పుంజా.

ఇంపాక్ట్ సబ్‌స్టిట్యూట్స్ గుజరాత్ టైటాన్స్: ప్రసిద్ధ్ కృష్ణ, గ్లెన్ ఫిలిప్స్, అనూజ్ రావత్, రవిశ్రీనివాసన్ సాయి కిషోర్, కుమార్ కుశాగ్ర.


**రాజస్థాన్ రాయల్స్: వైభవ్ సూర్యవంశీ, ఆడమ్ మిల్నే, రవి సింగ్, సుశాంత్ మిశ్రా**

**వినేశ్ ఫొగాట్‌పై భారత రెజ్లింగ్ సమాఖ్య అనర్హత వేటు**

**మే 10-12 మధ్య నేషనల్ ఓపెన్ ర్యాంకింగ్ టోర్నమెంట్**

**జాతీయ, అంతర్జాతీయ రెజ్లింగ్ నిబంధనలు ఉల్లంఘించిందని ఆరోపణ**

ప్రముఖ రెజ్లర్ వినేశ్ ఫొగాట్‌పై భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యుఎఫ్ఐ) నిషేధం విధించింది. మే 10 -12 తేదీల మధ్య జరగనున్న నేషనల్ ఓపెన్ ర్యాంకింగ్ టోర్నమెంట్‌లో పోటీ చేయకుండా నిషేధం విధించింది. క్రమశిక్షణారాహిత్యం, డోపింగ్ నిరోధక నిబంధనల ఉల్లంఘనకు పాల్పడిందనే ఆరోపణలపై షోకాజ్ నోటీసులు జారీ చేసింది. దీంతో పాటు జూన్ 26 వరకు దేశీయ పోటీల్లో పాల్గొనేందుకు అనర్హురాలిగా ప్రకటించింది.దీంతో యూపీలోని గోండాలో జరగనున్న నేషనల్ ఓపెన్ ర్యాంకింగ్ టోర్నమెంట్‌కు ఆమె దూరంగా ఉండనుంది. అంతర్జాతీయ నిబంధనల ప్రకారం, రిటైర్మెంట్ తర్వాత తిరిగి పోటీల్లో పాల్గొనేందుకు అవసరమైన ఆరు నెలల నోటీస్ వ్యవధిని పూర్తి చేయడంలో వినేశ్ ఫొగాట్ విఫలమైనట్లు డబ్ల్యూఎఫ్ఐ తెలిపింది. వినేశ్ ప్రవర్తన భారత రెజ్లింగ్ ప్రతిష్ఠను దెబ్బతీసిందని, దేశం అవమానపడేలా ఆమె వ్యవహరించారని పేర్కొంది.జాతీయ, అంతర్జాతీయ రెజ్లింగ్ నిబంధనలు ఉల్లంఘించారని ఆరోపించింది. ప్యారిస్ ఒలింపిక్స్ 2024లో అనర్హురాలిగా వేటుపటడంతో పాటు నాలుగు ప్రధాన ఆరోపణలపై వినేశ్ నుంచి వివరణ కోరింది.డబ్ల్యూఎఫ్ఐ మాజీ అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్ సొంత ఊరిలో పోటీలు జరుగుతున్నాయని, ఆ ప్రాంతంలో పోటీపడటం తనను మానసిక ఒత్తిడి గురిచేస్తోందని వినేశ్ ఫొగాట్ ఇటీవల ఆందోళన వ్యక్తం చేసింది. బ్రిజ్‌భూషణ్ తమపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారంటూ ఫిర్యాదు చేసిన ఆరుగురు మహిళల్లో తాను కూడా ఉన్నానని చెప్పిన వినేశ్ ఫొగాట్... పోటీల సందర్భంగా తనకు లేదా తన జట్టు సభ్యులకు ఏం జరిగినా కేంద్ర ప్రభుత్వానిదే బాధ్యత అవుతుందని హెచ్చరించింది. అయితే పోటీల ప్రారంభానికి ఒకరోజు ముందు డబ్ల్యూఎఫ్ఐ నుంచి ఈ ప్రకటన వచ్చింది.



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

## విజయ్ దేవరకొండ బర్త్ డే... 'రణబాలి' నుంచి స్పెషల్ గ్లింప్స్



**విజయ్ దేవరకొండ పుట్టినరోజున 'రణబలి' మేకింగ్ గ్లింప్స్ విడుదల**

**గుర్రపు స్వారీ సన్నివేశాల కోసం విజయ్ పడిన కష్టాన్ని చూపిన చిత్రబృందం**

**గాయాలైనా లెక్కచేయకుండా కఠినమైన గుర్రాలతో శిక్షణ పొందిన విజయ్**

**19వ శతాబ్దం నాటి చారిత్రక కథాంశంతో వస్తున్న సినిమా**

**సెప్టెంబర్ 11న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న 'రణబలి'**

టాలీవుడ్ యంగ్ హీరో విజయ్ దేవరకొండ పుట్టినరోజు సందర్భంగా, ఆయన నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'రణబాలి' నుంచి ఒక ప్రత్యేక మేకింగ్ గ్లింప్స్‌ను చిత్రబృందం విడుదల చేసింది. రాహుల్ సాంకృత్యన్ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ ఈ భారీ బడ్జెట్ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇందులో విజయ్ దేవరకొండకు జోడీగా రష్మిక మందన్న నటిస్తున్నారు. ఈ మేకింగ్ వీడియోలో 'రణబాలి' పాత్ర కోసం విజయ్ దేవరకొండ పడిన కష్టాన్ని చూపించారు. ముఖ్యంగా సినిమాలోని గుర్రపు స్వారీ సన్నివేశాల కోసం ఎంత తీవ్రంగా శిక్షణ తీసుకున్నాడో ఇందులో హైలైట్ చేశారు. మచ్చిక చేసుకోవడానికి అత్యంత కష్టమైన స్టాలియన్ జాతి గుర్రాలతో విజయ్ ప్రాక్టీస్ చేశారు. ఈ క్రమంలో పలుమార్లు గాయపడినప్పటికీ, పట్టుదలతో శిక్షణ పూర్తి చేసినట్లు వీడియో స్పష్టం చేస్తోంది. సినిమా పట్ల అతడి అంకితభావానికి ఇది నిదర్శనంగా నిలుస్తోంది. ఈ సందర్భంగా విజయ్ దేవరకొండ మాట్లాడుతూ, "తెరపై ఈ సన్నివేశాలు అద్భుతంగా ఉంటాయి. అందుకే ఇంత కష్టమైన సీక్వెన్స్ అయినా చేయడానికి నేను సిద్ధపడ్డాను" అని తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. సినిమాలోని గుర్రపు స్వారీ సన్నివేశాలు, భారీ యాక్షన్ ఘట్టాలు ముఖ్య ఆకర్షణగా నిలుస్తాయని చిత్ర యూనిట్ తెలిపింది. 19వ శతాబ్దంలో, 1854 నుంచి 1878 మధ్య బ్రిటిష్ పాలన కాలంలో జరిగిన వాస్తవ చారిత్రక సంఘటనల ఆధారంగా ఈ చిత్రం తెరకెక్కుతోంది. 'రణబాలి' చిత్రాన్ని సెప్టెంబర్ 11న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.


## విజయ్ గురించి నటి లైలా ఏమన్నారంటే..!


**విజయ్‌తో కలిసి గతంలో నటించిన లైలా**

**విజయ్ సహృదయుడని ప్రశంస**

**ఆయన పాలకుడిగా రావడం రాష్ట్రానికి మేలు చేస్తుందని వ్యాఖ్య**

తమిళనాడు రాజకీయాల్లో సరికొత్త చరిత్ర సృష్టించిన విజయ్ కు సినీ పరిశ్రమ నుంచి మద్దతు పెరుగుతోంది. ముఖ్యంగా విజయ్‌తో గతంలో స్క్రీన్ పంచుకున్న నటి లైలా ఆయన వ్యక్తిత్వం గురించి ఆసక్తికర వ్యాఖ్యల చేశారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో లైలా మాట్లాడుతూ... విజయ్ కేవలం గొప్ప నటుడు మాత్రమే కాదని, అంతకు మించి ఒక సహృదయుడని కొనియాడారు. తోటి వారికి సహాయం చేసే గుణం ఉన్న వ్యక్తి పాలకుడిగా రావడం రాష్ట్రానికి మేలు చేస్తుందని అన్నారు. సినిమాల్లో ఆయన ప్రదర్శించే క్రమశిక్షణ, అంకితభావం ఇప్పుడు ప్రజా సేవలో కూడా ప్రతిబింబిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. సుమంత్ ప్రభాస్ హీరోగా నటించిన 'గోదారి గట్టుపైన' చిత్రం నిన్ననే (మే 8) విడుదలై పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతోంది. ఈ సినిమాలో లైలా పోషించిన పాత్రకు మంచి గుర్తింపు లభిస్తోంది. ఒకప్పుడు హీరోయిన్‌గా అలరించిన ఆమె, ఇప్పుడు తన సెకండ్ ఇన్నింగ్స్‌లో విభిన్నమైన పాత్రలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు.





## మనం చేసే పని మన మనసు చెప్పిన దారిలోనే ఉండాలి: శోభిత ధూళిపాళ

**మనల్ని మనం గౌరవించుకోవడం ముఖ్యమన్న శోభిత**

**మహిళలు ఒకరినొకరు ప్రోత్సహించుకోవాలని సూచన**

**అప్పుడే మహిళలు సమాజంలో ఎత్తుకు ఎదుగుతారని వ్యాఖ్య**

సినీ నటి, హీరో అక్కినేని నాగచైతన్య భార్య శోభిత ధూళిపాళ తన కెరీర్‌తోనే కాకుండా, తన వ్యక్తిత్వంతోనూ ఎప్పుడూ వార్తల్లో నిలుస్తుంటారు. నాగచైతన్యతో వివాహం తర్వాత వ్యక్తిగత జీవితాన్ని ఆస్వాదిస్తూనే, వృత్తి పరంగా కూడా ఆమె బిజీగా ఉంటున్నారు. దుబాయ్‌కు చెందిన ప్రముఖ తెలుగు ఇన్‌ఫ్లుయెన్సర్ శ్రీలత అడెపల్లి, ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లో రాణిస్తున్న తెలుగు మహిళలను అభినందిస్తూ ఒక ప్రత్యేక వీడియోను రూపొందించారు. ఈ జాబితాలో శోభిత పేరును కూడా ప్రస్తావించడం విశేషం. ప్రపంచ వేదికలపై తెలుగు వారి ప్రతిభను చాటుతున్న మహిళలందరినీ ఒకే చోట చేర్చి గౌరవించడం అందరినీ ఆకట్టుకుంది. శ్రీలత పోస్ట్‌పై శోభిత స్పందిస్తూ తన జీవిత సూత్రాన్ని పంచుకున్నారు. జీవితంలో మనం చేసే ప్రతి పని మన మనసు చెప్పిన దారిలోనే ఉండాలని... అప్పుడే ఆ క్షణాలు అర్థవంతంగా ఉంటాయని చెప్పారు. ఇతరుల కోసం కాకుండా, మనకు మనం నిజాయతీగా ఉండటం, మనల్ని మనం గౌరవించుకోవడం అత్యంత ముఖ్యమని అన్నారు. ఒకరినొకరు ప్రోత్సహించుకోవడం ద్వారానే సమాజంలో మహిళలు మరింత ఎత్తుకు ఎదుగుతారని తెలిపారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2023/85680, Cel1 No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com